TGTEL/26/A4015

తెలంగాణ మంజీరా

సామాన్యుని చేతిలో అక్షర అస్త్రం తెలంగాణ మంజీరా

హైదరాబాద్ 02 ఎడిటర్ : సత్యనారాయణ 23, బుధవారం, సెప్టెంబర్ 2026 పేజీలు 4 సంపుటి:01 సంచిక : 137 తెలుగువారి పత్రిక..... మీ కోసం

రిపోర్టర్లు కావలెను
తెలంగాణ మంజీరా
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ మంజీరా
మీకు సరైన వేదిక... అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది.
98496 38320

ఆసియా క్రీడల్లో అద్భుత ప్రదర్శన

మహిళా క్రికెట్ జట్టుకు ప్రధాని అభినందనలు

'ఆసియా క్రీడలు-2026బీ లో భారత్ స్వర్ణ పతకాల ఖాతాను ఘనంగా ప్రారంభించింది. మహిళా క్రికెట్ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి ఈ ఎడిషన్‌లో దేశానికి తొలి బంగారు పతకాన్ని అందించింది. ఫైనల్ పోరులో శ్రీలంకను 147 పరుగుల భారీ తేడాతో ఓడించి వరుసగా రెండోసారి స్వర్ణాన్ని కైవసం చేసుకుంది. హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని టీమ్ఇండియా టోర్నీ ఆద్యంతం తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఈ చారిత్రక విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందిస్తూ జట్టుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. భారత క్రికెట్‌కు ఇదొక అద్భుతమైన విజయమని అన్నారు. మన క్రీడాకారిణులు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించడం అభినందనీయమని కొనియాడారు. వారి ఆత్మవిశ్వాసం, నైపుణ్యం, సమష్టి కృషి అమోఘమని, ఈ విజయంతో దేశం గర్విస్తోందని అన్నారు. స్వర్ణం గెలిచిన జట్టు యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచిందని మోదీ ప్రశంసించారు. మరోవైపు ఆసియా క్రీడల్లో తొలిసారిగా ప్రవేశపెట్టిన ఎంఎంఏ విభాగంలో పతకం సాధించిన సుచికా తరియల్‌ను కూడా ప్రధానమంత్రి అభినందించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సైతం భారత జట్టును అభినందించారు. ఈ విజయం చరిత్రలో నిలిచిపోతుందని, రాబోయే తరాలకు, ముఖ్యంగా దేశంలోని యువతకు ఇది గొప్ప స్ఫూర్తిదాయకమని కొనియాడారు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ స్పందిస్తూ.. షఫాలీ వర్మ, స్మృతి మంధాన‌ల అద్భుత భాగస్వామ్యాన్ని, బౌలర్ల ప్రతిభను ప్రత్యేకంగా ప్రశంసించారు.

నాలుగు రోజుల వరుసలాభాలకు బ్రేక్

నష్టాల్లో మార్కెట్లు..!

దేశీయ స్టాక్ మార్కెట్లు ఇవాళ నష్టాలతో ముగిశాయి. గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న నిఫ్టీ లాభాల జోరుకు బ్రేక్ పడింది. ప్రధానంగా ఐటీఫైనాన్షియల్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో సూచీలు నష్టాల్లోకి



జారాయి. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో మార్కెట్ సెంటిమెంట్ బలహీనపడింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 329.91 పాయింట్లు (0.44 శాతం) నష్టపోయి 74,529.08 వద్ద స్థిరపడింది.

ఎస్సీ, ఎస్టీలపై జరిగే దాడులు, అత్యాచారాలపై ప్రభుత్వం

కఠినంగా వ్యవహరిస్తుంది

ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలపై రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమీక్ష

ఇందిరమ్మ ఇళ్లలో 31 శాతం దళితులకు కేటాయిస్తున్నట్టు రేవంత్ వెల్లడి

విద్య, వికాసమే పేదరికాన్ని నిర్మూలిస్తుందని వ్యాఖ్య

భారీ డేటా చార్జీల నుంచి రిలీఫ్..

తక్కువ ధరలో ప్లాన్స్ తీసుకురావాలన్న ట్రాయ్

2 లో

వీసా ఫ్రీ

ట్రావెల్‌ను దుర్వినియోగం చేయొద్దు..

భారత హై కమిషన్ అడ్వయిజరీ..!

ఈ డిసెంబర్ నాటికి బంగ్లాదేశ్‌కు..

జైలుకు వెళ్లేందుకైనా సిద్ధం :

షేక్ హసీనా

2 లో

యూపీఐ ఛార్జీలపై ఎన్‌పీసీఐ కీలక ప్రకటన..

చిన్న వ్యాపారులపై భారం లేనట్లే!

-బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం

-తెలంగాణలో రెండ్రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు

-ఎనిమిది జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

-తీవ్ర వాయుగుండంగా మారనున్నట్లు అంచనా

రాజ్యసభ సీట్లకు ఎన్నిక..

12 స్థానాలకు నోటిఫికేషన్.. అక్టోబర్ 16న ఎన్నిక

రాజ్యసభ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశంలోని 12 రాజ్యసభ స్థానాలకు సెప్టెంబర్ 22, మంగళవారం నోటిఫికేషన్ విడుదలైంది. వీటిలో యూపీలో 10 స్థానాలకు, ఉత్తరాఖండ్‌లో ఒక స్థానానికి ఎన్నిక జరగనుండగా, పశ్చిమ బెంగాల్‌లో ఒక స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. అక్టోబర్ 16న ఎన్నిక జరగనుంది. అదే రోజు ఫలితాలు విడుదలవుతాయి. కొందరు రాజ్యసభ సభ్యుల కాల పరిమితి నవంబర్ 25న ముగియనుంది. ఈ స్థానాల భర్తీ కోసం తాజా ఎన్నికలు జరుగుతాయి. ఇందులో యూపీలో ఉన్న 10 స్థానాల్లో 8 స్థానాలు బీజేపీవి, ఒకటి ఎస్పీది, ఇంకోటి బీఎస్పీది. కాల పరిమితి ముగియనున్న రాజ్యసభ సభ్యుల్లో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి ఉన్నారు. ప్రస్తుతం ఉన్న అంచనా ప్రకారం..

మిగతా 2 లో

పిఠాపురంలో రూ.1,500 కోట్ల అభివృద్ధి పండుగ

నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతామన్న పవన్

2 లో

- చేబ్రోలులోని శ్రీ సీతారామస్వామి వారిని దర్శించుకున్న పవన్ కల్యాణ్
- కొత్తగా నిర్మించిన రథశాల, యాగశాల, కాలక్షేప మండపం, అన్నదాన హాలు పనులను పరిశీలించిన పవన్
- నాగులపల్లి సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం

యూపీఐ ఛార్జీలపై ఎన్‌పీసీఐ కీలక ప్రకటన.. చిన్న వ్యాపారులపై భారం లేనట్లే!

-యూపీఐ ఎండీఆర్‌పై జీఎస్టీ భారం అంటూ వస్తున్న వార్తలు అవాస్తవం

-రూ.2,000 లోపు లావాదేవీలపై ఎలాంటి ఛార్జీలు, జీఎస్టీ ఉండదని స్పష్టీకరణ

-నెలకి లక్ష లోపు యూపీఐ వసూళ్లున్న వ్యాపారులపై ప్రభావం శూన్యమని వెల్లడి

-వ్యక్తుల మధ్య జరిగే లావాదేవీలు యథాతథంగా పూర్తిగా ఉచితమని స్పష్టత

-చెల్లించిన జీఎస్టీని ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ కింద సర్దుబాటు చేసుకోవచ్చన్న ఎన్‌పీసీఐ

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా చేసే చెల్లింపుల్లో మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) పై జీఎస్టీ విధిస్తారని, దీనివల్ల డిజిటల్ చెల్లింపులు ఖరీదుగా మారతాయని, ముఖ్యంగా చిన్న వ్యాపారులపై భారం పడుతుందని కొన్ని మీడియా మాధ్యమాలలో వస్తున్న వార్తలను 'నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' (ఎన్‌పీసీఐ) ఖండించింది. ఈ ఆందోళనలు పూర్తిగా అవాస్తవమని, అపోహలు మాత్రమేనని ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.ఎన్‌పీసీఐ వివరణ ప్రకారం, ఎండీఆర్ అనేది కేవలం రూ.2,000 కంటే ఎక్కువ విలువైన 'పర్సన్-టు-మర్చంట్' (పీ2ఎం) లావాదేవీలకు మాత్రమే వర్తిస్తుంది. రూ.2,000 వరకు జరిపే లావాదేవీలకు ఎలాంటి ఎండీఆర్ లేనందున, వాటిపై జీఎస్టీ ప్రభావం కూడా ఉండదని స్పష్టం చేసింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం దేశంలో జరిగే మొత్తం యూపీఐ మర్చంట్ లావాదేవీల్లో 96% పైగా రూ.2,000 లోపువేనని, అందువల్ల అత్యధిక లావాదేవీలపై ఈ మార్పు ప్రభావం ఏమాత్రం ఉండదని పేర్కొంది.అంతేకాకుండా, నెలకు లక్ష రూపాయల వరకు యూపీఐ ద్వారా చెల్లింపులు స్వీకరించే చిన్న వ్యాపారులు ఎండీఆర్ చెల్లించాల్సిన అవసరం లేదని, కాబట్టి వారికి జీఎస్టీ సమస్యే ఉత్పన్నం కాదని తెలియజేసింది. ఒకవేళ రూ.2,000 పైబడి లావాదేవీలు జరిపి ఎండీఆర్ చెల్లించే వ్యాపారులు దానిపై జీఎస్టీ కట్టినా, ఆ మొత్తాన్ని వారు విక్రయించే వస్తువులపై చెల్లించాల్సిన జీఎస్టీ నుంచి మినహాయింపు (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్) పొందవచ్చని వివరించింది. ఫలితంగా, వ్యాపారులపై ఈ జీఎస్టీ భారం వాస్తవానికి ఉండదని ఎన్‌పీసీఐ స్పష్టం చేసింది.వ్యక్తుల మధ్య జరిగే 'పర్సన్-టు-పర్సన్' (పీ2పీ) లావాదేవీలపై ఈ నిబంధనల ప్రభావం ఏమాత్రం ఉండదని కేంద్ర ఆర్థిక శాఖ ఇదివరకే స్పష్టం చేసింది. ఎంత మొత్తం బదిలీ చేసినా ఈ లావాదేవీలు ఎప్పటిలాగే పూర్తిగా ఉచితంగానే కొనసాగుతాయి. ఎండీఆర్ అనేది ప్రభుత్వం లేదా ఎన్‌పీసీఐ వసూలు చేసే పన్ను కాదని, యూపీఐ వ్యవస్థ నిర్వహణ, విస్తరణకు సహకరించేందుకు బ్యాంకులు, పేమెంట్ యాప్ ప్రొవైడర్ల వంటి భాగస్వాములకు పంచే రుసుము అని కూడా వివరించింది.కొత్త నిబంధనల ప్రకారం రూ.2,000 దాటిన పీ2ఎం లావాదేవీలపై 0.4% నామమాత్రపు ఎండీఆర్ వర్తిస్తుంది. రూ.75,000, ఆపైబడిన లావాదేవీలకు ఎండీఆర్ గరిష్ఠంగా రూ.300గా పరిమితం చేశారు. రైల్వే, టెలికాం, ఇంధనం, వ్యవసాయం వంటి అత్యవసర, తక్కువ మార్జిన్లు ఉండే రంగాల్లో రూ.2,000 దాటిన లావాదేవీలకు ఒక్కోదానికి కేవలం రూ.5 ఫ్లాట్ ఛార్జీ వర్తిస్తుందని ఎన్‌పీసీఐ తెలిపింది.

వీసా ఫ్రీ ట్రావెల్‌ను దుర్వినియోగం చేయొద్దు..

భారత హై కమిషన్ అడ్వయిజరీ..!

మలేసియా వచ్చే భారత ప్రయాణికులకు కౌలాలంపూర్ (ఖుబశ్రీఖశ్రీఖఎజూబతీ) లోని భారత హైకమిషన్ (ఎఅస్త్రష్ట జశీఎఎఅంంఅశీఅ శీట ×అఎఖు) కీలక సూచన చేసింది. మలేసియా అందిస్తున్న 30 రోజుల వీసా ఫ్రీ ట్రావెల్‌ను దుర్వినియోగం చేయొద్దని సూచించింది. దాన్ని ఉపాధి అవకాశాల కోసం వినియోగించొద్దని పేర్కొన్నది. నకిలీ జాబ్ ఆఫర్లతో మలేసియాకు వస్తున్న భారతీయుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఈ మేరకు అడ్వైజరీ జారీచేసింది.ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ కొందరు ఏజెంట్లు నిరుద్యోగులకు వల వేస్తున్నారని, వారి చేతిలో చాలామంది మోసపోతున్నారని హైకమిషన్ తన అడ్వైజరీలో పేర్కొన్నది. పర్యాటక లేదా వీసా ఫ్రీ ట్రావెల్‌పై వచ్చి ఇక్కడ గడువుకు మించి ఉండిపోతున్నారని, దాంతో చట్టపరంగా చర్యలు ఎదుర్కొంటున్నారని తెలిపింది. భారత పాస్‌పోర్ట్ కలిగిన వారికి ఇస్తున్న 30 రోజుల వీసా రహిత ప్రవేశం (ఎఅఖు టతీవవ్ త్ఝుజవశ్రీ) కేవలం పర్యాటకం, సామాజిక సందర్శన కోసం ఉద్దేశించినది మాత్రమేనని భారత హైకమిషన్ తెలిపింది.దీన్ని ఉపాధి అవసరాల కోసం వినియోగించడం మలేసియా వలస నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నది. కాబట్టి వర్క్ పర్మిట్ లేకుండా మలేసియాకు రావొద్దని సూచించింది. అలాగే మలేసియా వచ్చే సాధారణ ప్రయాణికులు సైతం రిటర్న్ టికెట్, హోటల్ బుకింగ్ వంటి ట్రావెల్ ప్రణాళికతో రావడంవల్ల ఇమిగ్రేషన్ ఇబ్బందులు తలెత్తవని పేర్కొన్నది. పాస్‌పోర్టు వ్యాలిడిటీ కూడా కనీసం 6 నెలలు చెల్లుబాటులో ఉండేవిధంగా ఉండాలని సూచించింది. మలేసియా ఈ ఏడాది చివరివరకు భారత పౌరులకు వీసా ఫ్రీ ట్రావెల్ సదుపాయాన్ని అందిస్తోంది.

రాజ్యసభ సీట్లకు ఎన్నిక.. 12 స్థానాలకు నోటిఫికేషన్.. అక్టోబర్ 16న ఎన్నిక

అసెంబ్లీలో ఉన్న స్థానాలను బట్టి యూపీలోని 10 స్థానాల్లో 8 బీజేపీ గెలుచుకునే అవకాశం ఉంది. 2 సీట్లు సమాజ్‌వాదీ పార్టీ గెలుచుకోనుంది. సిట్టింగ్ రాజ్యసభ ఎంపీని కలిగి ఉన్న బీఎస్పీ ఒక్క సీటు కూడా గెలుచుకునే అవకాశం లేదు. ఎందుకంటే ఆ పార్టీకి యూపీ అసెంబ్లీలో సభ్యులు లేనందున ఆ పార్టీకి రాజ్యసభ సీటు దక్కే అవకాశం లేదు.బీఎస్పీకి ఇది క్లిష్టకాలంగా చెప్పుకోవాలి. ఎందుకంటే యూపీ అసెంబ్లీలోని ఉభయ సభల్లో ఒక్కరు కూడా లేరు. పార్లమెంట్ ఉభయ సభల్లో కూడా ఒక్క సభ్యుడూ లేడు. అంటే, రాష్ట్రంలో, కేంద్రంలోని చట్ట సభల్లో ఒక్క సభ్యుడు కూడా లేని స్తితికి బీఎస్పీ చేరుకుంది. 1989 తర్వాత బీఎస్పీకి ఈ పరిస్థితి ఇదే తొలిసారి. ఇక, ఉత్తరాఖండ్‌లో ఉన్న ఒక్క స్థానాన్ని బీజేపీ దక్కించుకోనుంది. ఆ పార్టీకి అసెంబ్లీలో భారీ మెజారిటీ ఉన్నందున ఆ రాజ్యసభ సీటు బీజేపీకే దక్కనుంది. పశ్చిమ బెంగాల్‌లో కూడా ఈ సీటును బీజేపీయే గెలుచుకోనుంది.

ఈ డిసెంబర్ నాటికి బంగ్లాదేశ్‌కు.. జైలుకు వెళ్లేందుకైనా సిద్ధం :

షేక్ హసీఎబంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా కీలక ప్రకటన చేశారు. 2026 డిసెంబర్ నాటికి తాను తప్పకుండా స్వదేశానికి తిరిగి వెళ్తానని ఆమె స్పష్టంచేశారు. తాను ఎప్పుడు వెళతాననే దానికంటే ఏ విధంగా వెళతాననేదే అత్యంత ప్రధానమని ఆమె వ్యాఖ్యానించారు. ఒక ఆంగ్ల వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో హసీనా ఈ విషయాలను వెల్లడించారు. తన పునరాగమనం శాంతియుత మార్గంలో చట్టబద్ధంగానే ఉండాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు.2025 నవంబర్‌లో బంగ్లాదేశ్ ట్రిబ్యునల్ తనకు మరణశిక్ష విధించడాన్ని హసీనా తీవ్రంగా ఖండించారు. అది పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, అన్యాయమైన తీర్పు అని ఆమె ఆరోపించారు. తన నిష్క్రమణ అనంతరం కొలువుదీరిన ప్రస్తుత ప్రభుత్వాన్ని రాజ్యాంగ విరుద్ధమైనదిగా, తనపై జరుగుతున్న విచారణను ఒక ప్రహసనంగా ఆమె అభివర్ణించారు. తన రాజకీయ పోరాటంలో భాగంగా జైలుకు వెళ్లేందుకైనా తాను సిద్ధంగా ఉన్నానని ఈ సందర్భంగా ఆమె తేల్చిచెప్పారు.ప్రస్తుతం రాజకీయ కార్యకలాపాలపై నిషేధం ఎదుర్కొంటున్న తన 'అవామీ లీగ్' పార్టీని పునర్నిర్మించడం, పార్టీ శ్రేణులతో సంబంధాలను తిరిగి బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారిస్తానని హసీనా వివరించారు. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య పాలనను పునరుద్ధరించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో ఉగ్రవాద, తీవ్రవాద శక్తుల నుంచి ముప్పు పొంచి ఉందని, ఇది కేవలం ఆ దేశ అంతర్గత సమస్య మాత్రమే కాదని, ఒక తీవ్రమైన ప్రాంతీయ ముప్పు అని హెచ్చరించారు.అయితే తన పునరాగమన ప్రణాళికలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా ఖరారు కాలేదని ఆమె వెల్లడించారు. ఈ విషయంపై బంగ్లాదేశ్ లేదా భారత ప్రభుత్వాలతో తాను ఇప్పటివరకు ఎలాంటి అధికారిక లేదా అనధికారిక చర్చలు జరపలేదని హసీనా స్పష్టంచేశారు.

నాలుగు రోజుల వరుస లాభాలకు బ్రేక్..

నష్టాల్లో ముగిసిన మార్కెట్లు..!

అదేవిధంగా ఎన్ఎస్ఈ నిఫ్టీ 85.30 పాయింట్లు (0.36 శాతం) క్షీణించి 23,329.00 వద్ద ముగిసింది. నాలుగు రోజుల వరుస లాభాల తర్వాత ఇన్వెస్టర్లు హెవీవెయిట్ షేర్లలో లాభాలను స్వీకరించడం మార్కెట్లపై ప్రభావం చూపింది. రంగాలవారీగా చూస్తే నిఫ్టీ ఐటీ ఇండెక్స్ అత్యధికంగా నష్టపోయింది. దీనితోపాటు నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్, నిఫ్టీ ఫార్మా సూచీలు కూడా నష్టాల్లో ముగిశాయి. మరోవైపు మీడియా, రియల్ ఎస్టేట్, మెటల్ రంగాల షేర్లలో కొనుగోళ్ల ఆసక్తి కనిపించింది.ఈ రంగాల సూచీలు లాభాల్లో ముగియడంతో మార్కెట్ నష్టాలు కొంతమేర పరిమితమయ్యాయి. నిఫ్టీలో ట్రెంట్, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ టీసీఎస్ షేర్లు ప్రధానంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. బ్రాడర్ మార్కెట్‌లో కూడా బలహీనత కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.08 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.23 శాతం స్వల్పంగా నష్టపోయాయి. ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో ఇన్వెస్టర్లు కొన్ని రంగాల నుంచి పెట్టుబడులను ఉపసంహరించుకుని ఇతర రంగాల్లోకి మళ్లిస్తున్నట్లు స్పష్టమవుతోంది.

ఎస్సీ, ఎస్టీలపై జరిగే దాడులు, అత్యాచారాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది

తెలంగాణ సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం అమలు, సంక్షేమ పథకాల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఉన్నత స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, తమ ప్రభుత్వం దళితులు, ఆదివాసీలు, గిరిజనుల సమగ్ర అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. పేద ప్రజలకు 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూముల పట్టాలు అందించిన ఇందిరా గాంధీ స్ఫూర్తితోనే తమ ప్రజా పాలన కొనసాగుతోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో 31 శాతం దళితులకు, 17 శాతం ఎస్టీలకు మంజూరు చేసి సంక్షేమంలో పెద్దపీట వేశామని వెల్లడించారు.అట్టడుగు వర్గాల సంక్షేమానికి తమ ప్రభుత్వం తీసుకుంటున్న పలు విప్లవాత్మక చర్యలను సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఉదయం పూట పౌష్టికాహార బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నామని, అలాగే 3 కోట్ల 48 లక్షల మంది ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తూ పేద కుటుంబాలకు నాణ్యమైన భోజనాన్ని చేరవేస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగే దాడులు, అత్యాచార ఘటనలపై ప్రభుత్వం అత్యంత కఠినంగా స్పందిస్తుందని స్పష్టం చేశారు. బాధితులకు అందాల్సిన నష్టపరిహార నిధులను బడ్జెట్ అడ్డంకులు లేకుండా నేరుగా 'గ్రీన్ ఛానెల్' ద్వారా తక్షణమే విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యా వికాసమే పేదరికాన్ని నిర్మూలిస్తుందని, అందుకే పిల్లలను చదువు, క్రీడల వైపు ప్రోత్సహించాలని, రాజకీయాలకు అతీతంగా ఈ వర్గాల పురోగతికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ వార్త మీకు నచ్చిందా?.. నచ్చిన వార్తలను మీ మిత్రులతో కూడా పంచుకోండి.

తెలంగాణకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన..

పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో రానున్న రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మంగళ, బుధవారాల్లో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తాయని పేర్కొంది.వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో అతి భారీ వర్షాలు, మరో 20 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, ఉమ్మడి వరంగల్ జిల్లాలకు అధికారులు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేశారు.ప్రస్తుతం బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం రానున్న 12 గంటల్లో మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో బుధ, గురువారాల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.

పిఠాపురంలో రూ.1,500 కోట్ల అభివృద్ధి పండుగ:

నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతామన్న పవన్

నాగులపల్లి సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రెండో రోజు విస్తృతంగా పర్యటించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుతో పాటు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు రూ.1,500 కోట్ల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి, సంక్షేమ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పర్యటనలో భాగంగా గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని శ్రీ సీతారామస్వామి వారిని దర్శించుకుని, ఏకాదశి వ్రతాచరణ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాభివృద్ధికి కేటాయించిన రూ.90 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన రథశాల, యాగశాల, కాలక్షేప మండపం, అన్నదాన హాలు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం యు.కొత్తపల్లి మండలంలో రూ.9.59 కోట్లతో పునరుద్ధరించిన నాగులపల్లి సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించి, 52 ఆవాసాలలోని సుమారు 97 వేల మంది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులోకి తెచ్చారు. కొండేవారంలో ఇంటింటి కుళాయి కనెక్షన్లను స్వయంగా పరిశీలించారు. ఆర్ఆర్ బీహెచ్ఆర్ మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న పవన్ కల్యాణ్, స్వయం సహాయక సంఘాలకు రూ.120 కోట్ల రుణాల చెక్కులు, లబ్ధిదారులకు క్రమబద్ధీకరణ ఇళ్ల పట్టాలు, మత్స్యకారులకు లైఫ్ జాకెట్లు, పదో తరగతి ప్రతిభావంతులకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. పిఠాపురం పట్టణంలో శాశ్వత డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం, రూ.225 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం, రూ.34 కోట్లతో దేవాలయాల పునరుద్ధరణ, రూ.323 కోట్లతో ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ వంటి కీలక ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రైతులు పవన్ కల్యాణ్‌కు నాగలిని కానుకగా ఇచ్చి తమ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ వార్త మీకు నచ్చిందా?.. నచ్చిన వార్తలను మీ మిత్రులతో కూడా పంచుకోండి.

కపిహెచ్బి కాలనీలో ఘనంగా వినాయక నవరాత్రోత్సవాలు...

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ముమ్మారెడ్డి ప్రేమకుమార్...

వినాయక చవితి నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన గణేష్ మంటపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు,ప్రముఖులు కొండల్, రాజి రెడ్డి,నలిని కుమార్ కమిటీ సభ్యులు ప్రత్యేక ఆహ్వానం మేరకు జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రేమకుమార్ అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నసమారాధన (మహా అన్నదాన) కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా ప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమకుమార్ మాట్లాడుతూసిద్ధిబుద్ధుల ప్రదాత అయిన ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వర్ధిల్లాలని కోరుకుంటున్నాను.భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తూ, అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టిన కొండల్ కి ఉత్సవ కమిటీ సభ్యులకు నా హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, బోలిబోయిన శ్రీనివాస్, దాసరి వెంకట్, గోపాల్ కృష్ణ, నీరజ్ కుమార్,స్థానిక నాయకులు, కమిటీ సభ్యులు, కాలనీవాసులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కూకట్పల్లి పరిధిలో గల గణేష్ నవరాత్రుల్లో అన్నదాన, నిమర్జన కార్యక్రమాల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు...

తెలంగాణ మంజీరా ప్రతినిధి కూకట్పల్లి

గణేష్ నవరాత్రుల సందర్భంగా బాలాజీనగర్, కూకట్‌పల్లి, మూసాపేట్ డివిజన్ల పరిధిలోని పలు గణేష్ మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన అన్న సమారాధన గణేష్ నిమజ్జన కార్యక్రమాల్లో నిర్వాహకుల ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలు గణేష్ మండపాలను సందర్శించిన రాజేశ్వరరావు విఘ్నేశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మండపాల వద్దకు ఆయన చేరుకున్న సందర్భంగా నిర్వాహకులు, భక్తులు ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు.అన్న సమారాధన కార్యక్రమాల్లో రాజేశ్వరరావు స్వయంగా భక్తులకు ప్రసాదాలను వడ్డించి వారితో కలిసి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అదేవిధంగా గణేష్ నిమజ్జన కార్యక్రమాల్లో కూడా పాల్గొని భక్తులతో కలిసి గణనాథునికి వీడ్కోలు పలికారు. నిమజ్జన శోభాయాత్రల సందర్భంగా భక్తుల జైజయధ్వానాలు, భక్తి కీర్తనలు, డప్పు వాయిద్యాలతో ఆయా ప్రాంతాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.గణేష్ నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన ఈ అన్నదాన నిమజ్జన కార్యక్రమాలు భక్తి సేవా భావానికి ప్రతీకగా నిలిచాయి.



సైకిల్ పైనే తన జీవనాధారం...

దొంగిలించిన గుర్తుతెలియని దుండగులు...

జీవనోపాధి లేక నిరాశ్రయుడైన నర్సింగ్ రావుకి కొత్త సైకిల్ అందజేసి జీవనాధారం కల్పించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...

తెలంగాణ మంజీరా ప్రతినిధి కూకట్పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం దినబంధు కాలనీలో నివాసం ఉంటున్న నర్సింగ్‌రావు ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేసుకుంటూ, ప్రతిరోజూ సైకిల్‌పై ఉద్యోగానికి వెళ్తూ తన జీవనోపాధిని కొనసాగిస్తున్నారు. అయితే వారం రోజుల క్రితం ఆయనకు ఎంతో అవసరమైన సైకిల్‌ను గుర్తుతెలియని వ్యక్తులు అప హరించడంతో తీవ్ర ఆవేదనకు గురయ్యారు. నర్సింగ్‌రావు తన మిత్రుడి సూచన మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని కలిసి తన పరిస్థితిని వివరించారు. నర్సింగ్‌రావు బాధను అర్థం చేసుకున్న రాజేశ్వరరావు వెంటనే స్పందించి, ఆయన జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా కొత్త సైకిల్‌ను సమకూర్చి అతని జీవనోపాధికి ఆటంకం కలగకుండా చేశారు.కొత్త సైకిల్ అందుకున్న నర్సింగ్‌రావు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కృతజ్ఞతా భావంతో మంగళవారం రాజేశ్వరరావు నివాసానికి తన కొత్త సైకిల్‌తో వచ్చి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ సార్.. ఇది కేవలం సైకిల్ కాదు.. ఇదే నా జీవనాధారం అంటూ తన కృతజ్ఞతను వ్యక్తం చేశారు.అంతేకాకుండా, తనకు కొత్త సైకిల్ అందించినందుకు గుర్తుగా, మొదటగా మీరే ఈ సైకిల్ నడిపి ప్రారంభించాలని నర్సింగ్‌రావు వడ్డేపల్లి రాజేశ్వరరావుని కోరారు. ఆయన కోరిక మేరకు వడ్డేపల్లి రాజేశ్వరరావు స్వయంగా సైకిల్ తొక్కి ప్రారంభించారు.మానవత్వమే మహోన్నత సేవ, ఆపదలో అండగా నిలవడమే నిజమైన నాయకత్వ లక్షణాలంటూ స్థానికులు వడ్డేపల్లి రాజేశ్వరరావును ప్రశంసించారు.

అన్నదానం... మహాధానం అన్నం పరబ్రహ్మ స్వరూపం

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో నేతాజీ నగర్ లో ఘనంగా వినాయక అన్నప్రసాద కార్యక్రమంసోమవారం హనుమాన్ యూత్ అసోసియేషన్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో వినాయక అన్నప్రసాద కార్యక్రమం అంగరంగ వైభవంగా, అత్యంత ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా హనుమాన్ యూత్ అసోసియేషన్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఆధ్వర్యంలో ఈ నెల 25న వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా 50 కిలోల భారీ లడ్డూ నిలవనుంది. ఆసక్తి ఉన్న భక్తులు తమ ఇష్టానుసారం నిర్వహించే వేలం పాటలో పాల్గొని, వినాయకుడి 12 రోజుల పూజా కార్యక్రమాల అనంతరం ఈ ప్రత్యేక లడ్డూను సొంతం చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు.అంతేకాకుండా, సంగారెడ్డిలో ఇంతకు ముందు ఎప్పుడూ జరగని విధంగా ప్రత్యేకమైన గణేష్ లేజర్ షో కూడా నిర్వహించబోతున్నారు.భక్తులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్ బొంగుల రవి, కౌన్సిలర్లు వంశీ, యాదవ్, శ్రీకాంత్ గౌడ్, గుర్రం రమేష్, నాని, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలనీవాసులు సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి అడ్డుకున్న ఉప సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలి

సంతకాలపై లంచాలు ఎందుకు సారు..?

బీజేపీ నాయకులు, సర్పంచ్ డిపివోకు వినతి

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లాలోని కోహిర్ మండల పరిధిలోని పైడిగుమ్మల్ గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకుంటూ, తీవ్ర అక్రమాలకు పాల్పడుతున్న ఉప-సర్పంచ్ మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులతో కలిసి గ్రామ ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో జిల్లా పరిపాలన అధికారి విజయ లక్ష్మి కి వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పలు విషయాలపై చర్చించారు. అభివృద్ధి పనులపై ఉప-సర్పంచ్ అభివృద్ధి పనుల బిల్లులపై సంతకాలు చేయడానికి లంచం/నగదు వాటా డిమాండ్ చేస్తున్నారని వివరించారు. సంతకాలు చేయకపోవడంతో గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ సప్లై, ట్రాక్టర్ రిపేర్ వంటి అత్యవసర పనులు నిలిచిపోయాయని తెలిపారు. పన్నుల నిధుల గోల్‌మాల్ ఇంటి పన్నులు, ఎలక్షన్ నామినేషన్ ఫీజులు రూ.2 లక్షలు వసూలు చేసి పంచాయతీ ఖాతాలో జమ చేయడం లేదన్నారు. సిబ్బంది చేసిన పనులకు దాదాపు 8 నెలలుగా జీతాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ప్రజా ప్రయోజనాలను పక్కనపెట్టి గ్రామ అభివృద్ధిని అడ్డుకుంటున్న ఉప-సర్పంచ్ కార్యదర్శిపై తక్షణమే విచారణ జరిపి, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేశపాండే, జిన్నారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శంషాబాద్ రాజు, వెంకట నర్సింహా రెడ్డి, కోహిర్ మండల అధ్యక్షులు వైద్యనాథ్ పైడిగుమ్మల్ సర్పంచ్ శ్రీకాంత్ వివిధ మండలాల అధ్యక్షులు బీజేపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగ్గారెడ్డిని మర్యాదపూర్వకంగా నూతన డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి





సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో నేతాజీ నగర్ లో ఘనంగా వినాయక అన్నప్రసాద కార్యక్రమంసోమవారం హనుమాన్ యూత్ అసోసియేషన్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో వినాయక అన్నప్రసాద కార్యక్రమం అంగరంగ వైభవంగా, అత్యంత ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా హనుమాన్ యూత్ అసోసియేషన్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఆధ్వర్యంలో ఈ నెల 25న వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా 50 కిలోల భారీ లడ్డూ నిలవనుంది. ఆసక్తి ఉన్న భక్తులు తమ ఇష్టానుసారం నిర్వహించే వేలం పాటలో పాల్గొని, వినాయకుడి 12 రోజుల పూజా కార్యక్రమాల అనంతరం ఈ ప్రత్యేక లడ్డూను సొంతం చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు.అంతేకాకుండా, సంగారెడ్డిలో ఇంతకు ముందు ఎప్పుడూ జరగని విధంగా ప్రత్యేకమైన గణేష్ లేజర్ షో కూడా నిర్వహించబోతున్నారు.భక్తులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్ బొంగుల రవి, కౌన్సిలర్లు వంశీ, యాదవ్, శ్రీకాంత్ గౌడ్, గుర్రం రమేష్, నాని, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలనీవాసులు సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు వినాయక లడ్డూ ప్రసాదం

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

పట్టణంలోని మెడికల్ కాలేజీ విద్యార్థులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వినాయకుడి పూజ అనంతరం లడ్డూ ప్రసాదాన్ని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు అందజేశారు. వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. విద్యార్థులకు వినాయకుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వడ్డీ వ్యాపారుల వలలో రైతన్నలు

-భూములు తెగనమ్ముకుంటున్న రైతులు -రైతులకు అండగా తెలంగాణా ప్రభుత్వం నిలవాలి

-తెలంగాణ రైతు రక్షణ సమితి అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు-తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా,వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం గిట్టుబాటు కాక, బ్యాంకు రుణాలు అందక అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతున్నారు అని తెలంగాణ రైతు రక్షణ సమితి అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు, తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా,వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ మిర్యాల ప్రకటనలో తెలిపారు. రైతులకు అత్యవసరాల కోసం గత్యంతరం లేక ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూ తమ విలువైన వ్యవసాయ భూములను సేల్ డీడ్ (రిజిస్ట్రేషన్) పేరిట తాకట్టు పెడుతున్నారు. రూ. 3 లక్షల నుండి రూ. 6 లక్షల వరకు అప్పులు తీసుకుని, ఏడాదికి 24% నుండి 36% వరకు ఉండే అధిక వడ్డీలు కట్టలేక చివరికి తమ ప్రాణసమానమైన భూములను కోల్పోతున్నారు. గతంలో ఇటువంటి సమస్యలపై 'తెలంగాణ రాష్ట్ర రైతు రుణా ఉపశమన కమిషన్' జోక్యం చేసుకుని, వడ్డీ వ్యాపారులతో చర్చలు జరిపి వడ్డీ రేట్లను తగ్గించడమే కాకుండా రైతుల భూములను వారికి తిరిగి ఇప్పించే అవకాశం ఉండేది.. కానీ ప్రస్తుత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ దోపిడీపై దృష్టి సారించకపోవడం శోచనీయం. రాష్ట్రాన్సికి వెన్నెముకైన రైతు సమాజం ఈ విధంగా భూములు, ఆస్తులు పోగొట్టుకుని రోడ్డున పడుతున్నా ప్రభుత్వం

పట్టించుకోకపోవడం దారుణమని ప్రభుత్వం ఇప్పటికైనా గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న ఈ దారుణాలపై తక్షణమే దృష్టి సారించాలి. బాధితులైన రైతులకు అండగా నిలిచి,

ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దోపిడీ నుంచి రైతాంగాన్ని కాపాడేందుకు ప్రాధాన్యతా క్రమంలో చర్యలు చేపట్టాలి అని ప్రభుత్వాన్ని కోరారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పలువురికి సన్మానం

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

సంగారెడ్డి పట్టణం సరస్వతి నగర్ లో జయం యూత్ ఆధ్వర్యంలో జరుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సందర్శించిన ప్రముఖులు కౌన్సిలర్ రవీందర్ నాయక్ ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఉపాధ్యక్షులు సజ్జద్ ఖాన్ లను సన్మానం చేసిన జయం యూత్ సభ్యులు ఈ కార్యక్రమంలో సరస్వతి నగర్ గణేష్ ఉత్సవ కమిటీ వ్యవస్థపాక సభ్యులు శ్రీధర్ మహేంద్ర కోట సత్యనారాయణ, తాండ్ర రాజు, కోడిదే మహేష్ కుమార్, సుభాష్, ప్రమోద్,మారుతీ సుమన్ వరుణ్ కిషోర్ పవన్, ప్రసాద్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా గణపయ్య శోభయాత్ర

డ్రీమ్ సర్వీస్ అధినేత ఆర్. మధుగౌడ్ ఆధ్వర్యంలో వినాయక నిమర్జనం

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో ఘనంగా గణేష్ ఉత్సవాలు ఆర్.మధుగౌడ్ ఆధ్వర్యం లో వినాయకుని నిమజ్జన కార్యక్రమం అన్నదాన కార్యక్రమాలు పట్టణంలోని బైపాస్ రోడ్డులోని శివాని అపార్ట్మెంట్ గణేష్ మండల్ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. డ్రీమ్ సర్వీస్ అధినేత ఆర్. మధు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవహరించారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా 9 రోజుల పాటు ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు నిర్వాహకులు తొమ్మిది రోజులు పూజలు నిర్వహించి సోమవారం నిమజ్జనం కొరకు శివాని అపార్ట్మెంట్ నుంచి పాత బస్టాండ్ సమీపంలో మహబూబ్ సాగర్ చెరువు వరకు ఆటపాటలు కోలాటం నృత్యాలు చేస్తూ నిమర్జనం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పసి ప్రాణానికి పునర్జన్మనిచ్చిన శిశురక్ష ఆసుపత్రి వైద్యులు

అరుదైన చికిత్స అందించి పసిబిడ్డ ప్రాణాలు కాపాడటం గొప్ప విషయం జగ్గారెడ్డి

సంగారెడ్డి,తెలంగాణ మంజీరా న్యూస్ :

పట్టణంలోని శిశురక్ష చిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టర్లు అరుదైన చికిత్స అందించి నవజాత శిశువు ప్రాణాలను కాపాడారు. నెలలు నిండకముందే, కేవలం 980 గ్రాముల బరువుతో జన్మించిన శిశువుకు పునర్జన్మనిచ్చారు. ఊపిరితిత్తులు డెవలప్ కాకపోవడంతో పాటు కిడ్నీలు పనిచేయక పోవడంతో డయాలసిస్ చేయాల్సి వచ్చింది. వెంటిలేటర్ పై శిశువును ఉంచి విజయవంతంగా చికిత్స అందించారు. 50 రోజుల చికిత్స తర్వాత ఆ పసి బిడ్డ బరువు 1.6 కిలోలకు పెరిగింది. అత్యంత విషమంగా ఆరోగ్య పరిస్థితి ఉన్న నవజాత శిశువును శిశురక్ష ఆసుపత్రి డాక్టర్లు బతికించారని తెలుసుకున్న జగ్గారెడ్డి స్వయంగా అక్కడికి వెళ్లారు. నవజాత శిశువును చూసి, డాక్టర్లను ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించారు. హైదరాబాద్ కి వెళ్లాల్సిన అవసరం లేకుండా సంగారెడ్డి లోనే అత్యాధునిక వైద్య సేవలు అందించి, పసిబిడ్డకు ప్రాణం పోసిన తీరును ఆయన ప్రశంసించారు. శిశు రక్ష ఆసుపత్రి డాక్టర్లు ఆ శిశువును కంటికి రెప్పలా కాపాడి, ఆ తల్లిదండ్రుల కళ్ళల్లో సంతోషం నింపారని ఆయన వివరించారు. సగం బిల్లు మాత్రమే తీసుకున్న ఆసుపత్రి యాజమాన్యం 50 రోజుల చికిత్సకు దాదాపు నాలుగు లక్షల పైగా బిల్లు అయింది. శిశువు తల్లిదండ్రులు రెండు లక్షల వరకు చెల్లించారు. మిగతా మొత్తాన్ని తాను చెల్లిస్తానని జగ్గారెడ్డి తెలిపారు.

కన్నుల పండువగా బొజ్జ గణపయ్య నవరాత్రి ఉత్సవాలు

కోలాటాలు, సంగీత, సాంస్కృతిక ప్రదర్శనలతో సందడిగా వేడుకలు

కుత్బుల్లాపూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 22, తెలంగాణ మంజీరా:

గిరినగర్ డివిజన్ పరిధిలోని గిరినగర్‌లో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్య నవరాత్రి ఉత్సవాలు మంగళవారం కన్నుల పండువగా జరిగాయి. రేషన్ షాప్ వద్ద ఏర్పాటు చేసిన గణనాథుని మండపం భక్తులతో సందడిగా మారింది. కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన శ్రీ ధర్మశాస్త్ర భజన మండలి ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సౌజన్యంతో మండపం వద్ద ప్రత్యేక సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు, యువతులు ఉత్సాహంగా కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. మహిళలు మంగళహారతులతో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు జెల్ల శివ, మిందర్ సింగ్, ఎన్. నరేష్ గుప్తా, ఏ. సంతోష్ గుప్తా, శ్రీనివాస్ నాయి, జెల్ల సంపత్, అరుణ్, రాజేష్, దినేష్, రఘువీర్, టింకు, రాజేష్, చంటి, లంబు శివ, సరస్వతి గిరిధర్ రాజు, సరస్వతి నిఖిల్ రాజు, సరస్వతి శ్రీకర్ రాజు తదితరులు పాల్గొన్నారు. గాయకులు బాలుస్వామి, వరప్రసాద్, విష్ణు, వాయిద్య కళాకారుడు ప్రసాద్ సంగీత కార్యక్రమాలతో భక్తులను అలరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుని ఆశీస్సులు పొందారు.

రాజకీయ సవాళ్లను ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్న నాయకుడు రేవంత్‌రెడ్డి

ప్రజా సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం..!

జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ పాషా

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనేక రాజకీయ సవాళ్లను ఎదుర్కొంటూనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ముందుకు సాగుతున్నారని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పాషా పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానాన్ని ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనే రేవంత్‌రెడ్డి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీలో కీలక నాయకుడిగా తెలిపారు. పీసీసీ అధ్యక్షుడిగా పార్టీని సమర్థవంతంగా నడిపించిన అనంతరం ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని, రాజకీయ విమర్శలు, సవాళ్లు ఎదురైనప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, సంక్షేమం, అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని నయ్యద్ పాషా తెలిపారు. ప్రభుత్వ విధానాలపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం ప్రజాస్వామ్యంలో సహజమేనని, అయితే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజల విశ్వాసాన్ని పొందడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యంగా కొనసాగాలని, తెలంగాణను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం కృషి చేస్తోందని నయ్యద్ పాషా తెలిపారు.

వినాయక మండపంలో ప్రత్యేక పూజలు

పూజల్లో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన నర్సారెడ్డి భూపతిరెడ్డి

కుత్బుల్లాపూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 22, తెలంగాణ మంజీరా:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి డివిజన్‌లో శ్రీ పోచమ్మ వినాయక యూత్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావనతో పాటు ఐక్యతను పెంపొందిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, బాచుపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డితో పాటు శ్రీ పోచమ్మ వినాయక యూత్ నిర్వాహక కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వినాయక పూజా కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

కుత్బుల్లాపూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 22, తెలంగాణ మంజీరా:

132వ డివిజన్ పరిధిలోని హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాన్ని మంగళవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, వీరారెడ్డి నరేందర్ రెడ్డి సందర్శించారు. కాలనీ కమిటీ అధ్యక్షులు కుంట సిద్ధిరాములు, జనరల్ సెక్రటరీ తోకల నగేశ్ రెడ్డి, కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, భక్తులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాఘవేంద్ర కాలనీ గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు

కుత్బుల్లాపూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 22, తెలంగాణ మంజీరా:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్ డివిజన్ 286 పరిధిలోని రాఘవేంద్ర కాలనీ సంక్షేమ సంఘ భవనంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మేడ్చల్--మల్కాజిగిరి డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కుంట సిద్ధి రాములు దమ్మని శ్రవణ్ కుమార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిట్ల ప్రవీణ్ కుమార్ ముదిరాజ్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బి. రంగయ్య, ఉద్యమకారుడు, మాజీ గ్రేటర్ హైదరాబాద్ సెక్రటరీ గుమ్మడి మధుసూదన్ రాజు, తోకల నాగేష్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులు, స్థానికుల కోసం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో నాయకులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సంస్కృతి అవెన్యూస్ కాలనీలో ఘనంగా గణపతి లడ్డూ వేలంపాట

రూ.2,75,116కు లడ్డూను దక్కించుకున్న కోరుకొండ శ్రీనివాస్

కుత్బుల్లాపూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 22

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం డివిజన్ పరిధిలో ఉన్న సంస్కృతి అవెన్యూస్ కాలనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నవరాత్రుల సందర్భంగా గణనాథుడికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రుల ముగింపు సందర్భంగా నిర్వహించిన గణపతి లడ్డూ వేలంపాటలో కోరుకొండ శ్రీనివాస్ కుటుంబ సభ్యులు రూ. 2,75,116కు లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా లడ్డూను దక్కించుకున్న కోరుకొండ శ్రీనివాస్ కుటుంబ సభ్యులను ఉత్సవ కమిటీ నిర్వాహకులు శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.